ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Date: 06-12-2013 Page No: 06

# ఇన్‌కాయిస్‌కు 'మానవతా' పురస్కారం

ఫైలిన్ తుపాన్ సందర్భంగా విపత్తును ఎదుర్కొనేందుకు ప్రజలను అప్రమత్తం చేయడంలో కీలకపాత్ర పోషించిన నగరంలోని 'భారత జాతీయ సముద్ర జలాల సేవల కేంద్రా'(ఇన్‌కాయిస్)నికి ప్రతిష్ఠాత్మక ఐసీహెచ్ఎల్ 2013 అవార్డు దక్కింది. ఐఐఎం రాయ్‌పూర్ ఈనెల 3న జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో ఈ పురస్కారాన్ని అందచేశారు. ఫైలిన్ తుపాన్ సందర్భంగా ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో 10లక్షల మందిని అప్రమత్తం చేసి ప్రాణనష్టం జరగకుండా 'ఇన్‌కాయిస్' కృషి చేసింది. మత్స్యకారులను అప్రమత్తం చేయడం తదితర సేవలను అందించింది. 3న జరిగిన సదస్సులో మానవతా పురస్కారాన్ని 'ఇన్‌కాయిస్' తరఫున సునామీ కేంద్రం ఇన్‌ఛార్జి తుమ్మల శ్రీనివాసకుమార్ స్వీకరించారు.